ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.08.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జాయింట్ పార్లమెంట్ కమిటీ - JPC వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రజలు, అనుభవజ్ఞులు, స్వచ్ఛంద సంస్థల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించింది.
2. కోల్ కతా జూనియర్ డాక్టర్ హత్యాచారానికి నిరసనగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల చర్యకు నిరసనగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా బంద్ జరపాలని బిజెపి నిర్ణయించింది.
3. నోటి ద్వారా తీసుకునే కలరా వ్యాక్సిన్ హిల్‌కాల్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ హైదరాబాద్‌లో విడుదల చేసింది.
4. పారిస్ లో ఈరోజు నుంచి పారాలింపిక్స్ జరుగనున్నాయి. దివ్యాంగుల కోసం జరిగే ఈ క్రీడల్లో భారత్ తరపున 84 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు.

## JPC WAQF- SUGGESTION

వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రజలు, అనుభవజ్ఞులు, ఎన్జీవోలు, ఇతర సంస్థల నుంచి సలహాలు, సూచనలు పంపాలని దీనిపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంట్ కమిటీ కోరింది. దీనికి సంబంధించి లోక్ సభ సచివాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రజలు తమ సలహాలను ఇంగ్లీష్ లేదా హిందీలో జాయింట్ సెక్రటరీ, లోక్ సభ సచివాలయం, రూమ్ నంబర్ 440, పార్లమెంట్ హౌస్, కొత్తఢిల్లీ 110001 అడ్రస్ కు పంపాలని ప్రకటనలో ఉంది. అలాగే **jpcwaqf-lss@sansad.nic.in**. మెయిల్ అడ్రస్ కు సలహాలు, సూచనలు మెయిల్ చేయవచ్చని సూచించింది. ప్రజల సలహాలు, సూచనలు జెపిసి కి సమర్పిస్తారు. వివరాలు గోప్యంగా ఉంచుతారు. వక్ఫ్ సవరణ బిల్లు లోక్ సభ వెబ్ సైట్ లో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో

అందుబాటులో ఉంది. గత బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై జెపిసి ని ఏర్పాటు చేశారు. శీతాకాల సమావేశాల్లో జెపిసి తమ నివేదికను సభకు సమర్పించనుంది.

## NSD

**PM-PUTIN TALKS**

ప్రధానమంత్రి నరేంద్ర మోది రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన విషయాలపై టెలిఫోన్ లో చర్చలు జరిపారు. భారత- రష్యా దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మొదలైన విషయాల్లో తీసుకోవలసిన చర్యలపై కూడా తాము సంభాషించినట్టు మోడీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. తమ ఉక్రెయిన్ సందర్శన విశేషాలను రష్యా అధ్యక్షుడికి వివరించినట్టు పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ల మధ్య సంఘర్షణకు శాంతియుతమైన ముగింపు పలకాలన్న భారతదేశ ఉద్దేశాన్ని గురించి కూడ , పుతిన్ కు వివరించినట్లు మోదీ తెలిపారు.

NSD

**TASK FORCE**

వైద్య సిబ్బంది పని పరిస్థితులు , రక్షణ, భద్రత అంశాలపై సిఫార్సులు చేసేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ మొదటి సమావేశం జరిగింది. క్యాబినెట్ సెక్రెటరీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోం , ఆరోగ్యశాఖల కార్యదర్శులు సహా సభ్యులందరూ హాజరయ్యారు. సభ్యులు చేసిన పలు సూచనలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సజెషన్స్ టు ఎన్ టి ఎఫ్ పేరుతో తన వెబ్సైట్లో ఏర్పాటు చేసిన జాతీయ పోర్టల్ లో దేశంలోని సంబంధిత వ్యక్తులు, సంస్థలు వైద్య సిబ్బంది రక్షణ , భద్రత మొదలైన అంశాలపై సూచనలు , సలహాలు ఇవ్వవచ్చునని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. ఆయా రాష్ట్రాల్లో వైద్య అధ్యయన సంస్థలు , ఆసుపత్రులలో ఇప్పటివరకు ఉన్న భద్రతా చర్యలకు సంబంధించి సమాచారం అందజేయాలని కూడా ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాలను కోరింది. నేడు వీడియో

మాధ్యమం ద్వారా జరిగే సమావేశంలో రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు , డీజీపీలతో ఈ అంశాలు చర్చిస్తారు.

NSD

**W.B STUDENTS RALLY**

కోల్ కతా ఆర్జీకర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసనగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల చర్యకు నిరసనగా నేడు పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా బంద్ జరపాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది. 12 గంటల పాటు నిర్వహించే ఈ బంద్ లో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సుకాంత మజుందార్ కోరారు. మరోవైపు హత్యాచార ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సాగిస్తున్న ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. కోల్ కతా లోని హౌరా బ్రిడ్జి, ఫోర్ షోర్ రోడ్డు, శాంత్రో గచ్చి వద్ద విద్యార్థులు నబన్న అభిజన్, సంగ్రామీ జౌతా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు ఘర్షణలు జరిగాయి. పలుచోట్ల ఆందోళన కారులు బారికేడ్లను ధ్వంసం చేస్తూ ముందుకు సాగారు. పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు భాష్ప వాయి గోళాలు ప్రయోగించారు. డిజిపి రాజీవ్ కుమార్ , హౌరా సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ త్రిపాఠి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తాము ర్యాలీ నిర్వహిస్తామని పశ్చిమ్ బంగా ఛాత్ర సమాజ్, సంగ్రామి జౌతా మంచ్ తెలిపాయి. దానికి పోలీసులు అనుమతి నిరాకరించినా విద్యార్థులు తమ ఆందోళన కొనసాగించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కాగా ర్యాలీని అణచివేసేందుకు బలగాలను వినియోగించవద్దని గవర్నర్ సివి ఆనంద బోస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

NSD

**JITENDRA- ANUBHAV AWARDS**

పదవి విరమణ చేస్తున్న, చేసిన ఉద్యోగులు సాధించిన విజయాలకు గుర్తింపుగా కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, ప్రజా సమస్యలు, పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నేడు కొత్త ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో అనుభవ్ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం 22 మంత్రిత్వ శాఖల నుంచి వివరాలు అందగా, వాటిల్లో నుంచి విశిష్టంగా ఎంపికైన ఐదుగురికి అనుభవ్ అవార్డులు, పది జ్యూరీ ప్రశంసా పత్రాలు అందజేస్తారు. 2015 సంవత్సరంలో పింఛన్లు, పింఛన్ దారుల సంక్షేమ శాఖ అనుభవ్ పేరుతో ఆన్ లైన్ వేదికను ప్రారంభించింది. సిబ్బంది తమ పదవీకాలంలో సాధించిన విజయాలను గురించి సమర్పిస్తే, న్యాయ నిర్ణేతలు పురస్కారాలకు ఎంపిక చేస్తారు. ఇప్పటివరకు 54 అనుభవ్ అవార్డులు, తొమ్మిది జ్యూరీ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

**NSD**

**MEA DELEGATION IN MALDIVES**

మాల్దీవులలో మన సహకారంతో అమలు జరుగుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించేందుకు విదేశాంగ శాఖకు చెందిన ఉన్నత స్థాయి బృందం ఆ దేశంలో పర్యటిస్తున్నది. ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక సలహాదారు అనురాగ్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ బృందం - మాల్దీవుల మంత్రులు, అక్కడి ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చిస్తున్నది. భారతీయ ప్రాజెక్టుల ప్రగతిని అధ్యయనం చేసేందుకు ఈ బృందం నేడు కూడా పలు చోట్ల పర్యటనలు జరుపుతుంది.

NSD

**INDIA -BRAZIL MEETING**

బ్రెజిల్ అధ్యక్షతన G-20 కార్యక్రమాలు చేపట్టడానికి భారత్ పూర్తి స్థాయిలో మద్దతిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ఎస్ జై శంకర్ అన్నారు. 9వ భారత- బ్రెజిల్ సంయుక్త కమిషన్ సమావేశం ఢిల్లీలో జరిగింది. 2006 సంవత్సరం నుంచి భారత - బ్రెజిల్ దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృత స్థాయిలో కొనసాగుతున్నట్టు జయశంకర్ తెలిపారు. అంతరిక్షం, రక్షణ, సైబర్ భద్రత , వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ఉభయ దేశాల మధ్య

ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయంగా ప్రగతి సాధించినట్టు విదేశాంగ శాఖ మంత్రి వివరించారు. 9వ భారత- బ్రెజిల్ సంయుక్త కమిషన్ సమావేశానికి డాక్టర్ జై శంకర్ , బ్రెజిల్ విదేశాంగ మంత్రి మారో వీరా సహాధ్యక్షత వహించారు. ప్రస్తుతం జి 20 కి బ్రెజిల్ అధ్యక్ష స్థానం వహిస్తున్నది.ఈ సంవత్సరం రియో డి జెనీరో లో నవంబర్ 18, 19 తేదీల్లో జి 20 శిఖరాగ్ర సదస్సు జరుగుతుంది.

NSD

## CHOLERA VACCINE

నోటి ద్వారా తీసుకునే కలరా వ్యాక్సిన్ హిల్‌కాల్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ హైదరాబాద్‌లో విడుదల చేసింది. ఎంఎస్‌డీ, వెల్‌కం ట్రస్టుకు చెందిన హిల్‌మ్యాన్ లేబొరేటరీస్ లైసెన్సు ద్వారా ఈ టీకాను అభివృద్ధి చేసినట్లు భారత్ బయోటెక్ వెల్లడించింది. దీనికి సంబంధించి మూడో దశ క్లినికల్ పరీక్షలను 3,600 మందిపై విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది. ఈ టీకాను ఉత్పత్తి చేసేందుకు హైదరాబాద్, భువనేశ్వర్‌లలో కొత్త తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల తెలిపారు. ఈ రెండు కేంద్రాలకూ కలిపి ఏడాదికి 20 కోట్ల డోసుల వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. హైదరాబాద్ కేంద్రానికి ఇప్పటికే డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా డీసీజీఐ నుంచి అనుమతులు లభించాయన్నారు. ఏటా 4.5 కోట్ల డోసుల కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి చేయొచ్చని ఆయన వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నోటి ద్వారా తీసుకునే కలరా వ్యాక్సిన్‌కు తీవ్రమైన కొరత ఉం డటంతో ప్రపంచ దేశాల అవసరాలు తీర్చేలా ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్లోకి తెస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 10 కోట్ల డోసుల కలరా వ్యాక్సిన్ అవసరం ఉందని, ఏడాదికి 4 కోట్ల వ్యాక్సిన్ డోస్‌ల కొరత ఉందని ఆయన వివరించారు. 2023 నుంచి ఈ ఏడాది మార్చి వరకు 31 దేశాల్లో 8 లక్షలకు పైగా కలరా కేసులు నమోదు కాగా 5,900 మంది మృతి చెందారు . భారత్ బయోటెక్ అందుబాటులోకి తెచ్చిన ఈ హిల్‌కాల్ టీకాను ఏడాది వయసు దాటిన వారందరూ తీసుకోవచ్చు. ఇది రెండు డోసుల్లో తీసుకోవాల్సి

ఉంటుంది. మొదటి డోసు తర్వాత 14 రోజులకు మరో డోసు తీసుకోవాలి. దీన్ని 2 నుంచి 8 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత మధ్య నిల్వ చేయాలి.

NSD

**MEDICAL SENSOR**

పార్కిన్ సన్ వ్యాధికి తగిన రీతి మోతాదులో మందు ఇవ్వడానికి వీలుగా కొత్త స్మార్ట్ సెన్సార్ ను భారతీయ వైద్య శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారు. స్మార్ట్ ఫోన్ ఆధారంగా పనిచేసే ఈ సెన్సార్ తక్కువ ధరలో లభించడమే కాకుండా, ఉపయోగించడం కూడా తేలిక. శరీరంలో ఎల్డోపా స్థాయిని ఖచ్చితంగా ఈ పరికరం కనిపెడుతుందని ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ తెలిపింది. ఎల్డోపా స్థాయికి అనుగుణంగా తగిన మోతాదులో ఔషధం అందించి, వ్యాధిని సమర్థంగా నియంత్రించవచ్చు.

**NSD**

**PARALYMPIC GAMES**

నేటి నుంచి పారిస్ లో పారాలింపిక్స్ ప్రారంభం కానున్నాయి. దివ్యాంగుల కోసం జరిగే 22 క్రీడల్లో 168 దేశాల నుంచి 4400 మంది అథ్లెట్లు పోటీల్లో పోటీపడుతున్నారు. భారత్ తరుపున 84 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో 38 మంది , బ్యాడ్మింటన్ లో 13, షూటింగ్ లో 10, ఆర్చరీ లో ఆరుగురు అథ్లెట్లు పాల్గొంటున్నారు. సెప్టెంబర్ 8న ముగింపోత్సవం నిర్వహిస్తారు.

**NSD**

**JAY SHAH - ICC CHAIRMAN**

బీసీసీఐ కార్యదర్శి జై షా.. డిసెంబరు 1న ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. నిన్న ఆయన బీసిసిఐ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఐసీసీ ఛైర్మన్ పదవిని అధిష్టించిన అత్యంత పిన్నవయస్కుడిగా 35 ఏళ్ల షా ఘనత సాధించా రు. న్యూజీలాండ్ కు

చెందిన ప్రస్తుత ఛైర్మన్ గ్రెగ్ బార్క్లే మరో పర్యాయం పదవిలో కొనసాగకూడదని నిర్ణయించుకోవడంతో షాకు అవకాశం లభించింది. జై షా 2019 నుంచి బీసీసీఐ కార్యదర్శిగా ఉంటున్నారు. వచ్చే నెల లేదా అక్టోబరులో జరిగే బోర్డు వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన బాధ్యతల నుంచి తప్పుకొంటారు.

**NSD**

**TRIPTI : ANJALI MP-I 28.08.2024**

**JPC WAQF- SUGGESTION**

The Joint Committee of Parliament on the Waqf (Amendment) Bill, 2024 has invited views and suggestions from the public, NGOs, experts, stakeholders and institutions. The Lok Sabha Secretariat has issued a press communique in this regard. It said, those desirous of submitting written suggestions to the Committee can send two copies either in English or in Hindi to Joint Secretary (JM), Lok Sabha Secretariat, Room No. 440, Parliament House Annexe, New Delhi- 110001 and also email to **jpcwaqf-lss@sansad.nic.in.** The suggestions should reach within 15 days from the date of the publication of the advertisement. As per the communique, the memoranda or suggestions submitted to the Committee would form part of the records of the Committee and would be treated as 'confidential and enjoy privileges of the Committee. Those, desirous of appearing before the Committee, besides submitting memoranda, are requested to specifically indicate so. However, the Committee's decision in this regard will be final.

The Text of 'The Waqf (Amendment) Bill, 2024' is available on the Lok Sabha website in hindi and english. The Waqf (Amendment) Bill which was introduced in Lok Sabha during the Budget Session, was referred to the Joint Committee of Parliament, constituted under the Chairmanship of Lok Sabha MP Jagdambika Pal, for examination. The Committee is scheduled to report on the Bill to the House by the last day of the first week of the Winter Session of Parliament this year.

**<><><> Anand 0510**

**TRIPTI::ANJALI MP-I 28.08.2024**

**MEDICAL SENSOR**

Indian medical scientists have developed a new smart sensor for

adjusting drug dosage to manage Parkinson's disease. The sensor is a Smartphone based flourescence turn-on system which is affordable and user-friendly. Institute of Advanced Study in Science and Technology said, the sensor would help in accurately detecting the concentration of L-dopa in the body, which will aid in determining the required dosage for effective control of the disease. L-dopa is a chemical which is converted to dopamine in human body and acts as anti-Parkinson's drugs.

<<<>>> **CB/ 0544**

**TRIPTI MP-I 28.08.2024**

**JAY SHAH - ICC CHAIRMAN**

Jay Shah, the current honorary secretary of the BCCI, has been elected unopposed as the Independent Chair of the ICC. Shah, was the sole nominee for the chairmanship. He will assume his position on 1st December this year. At 35, Shah has become the youngest ever to hold the position. On 20th of this month, it was announced that current ICC Chair Greg Barclay would not seek a third term and would step down at the conclusion of his tenure in November this year.

**<<<>>> CB/ 0546**

**TRIPTI : ANJALI MP-II 28.08.2024**

**PARALYMPIC GAMES**

The Paralympics Games 2024 will officially get underway in Paris today, and will go on till 8 September. This is for the first time that France will stage a summer Paralympics. The country previously hosted the Winter Paralympics in 1992 in Tignes and Albertville. A total of 84 Indian para athletes will compete in this edition of the games. It is India's largest contingent in Paralympic history. India will compete in 12 of the 22 sports scheduled at Paris 2024, including making a debuts in para cycling, para judo and para rowing.

**SANJIO EP-I 27.08.2024**

**JITENDRA- ANUBHAV AWARDS**

Minister of State for Personnel, Public Grievances, and Pensions Dr. Jitendra Singh will confer Anubhav Awards 2024 at Vigyan Bhawan in New Delhi tomorrow. The Ministry of Personnel, Public Grievances and Pensions said that this year, write-ups from 22 Ministries and Departments have been published out of which five Anubhav Awards and 10 Jury certificates will be given to the outstanding write-ups. An online platform titled

'Anubhav' was launched by the Department of Pension and Pensioners' Welfare in 2015. The portal is for retiring and retired employees to showcase significant achievements made during their service period. 54 Anubhav Awards and Nine Jury Certificates have been conferred so far.

Dr. Jitendra Singh will also chair the 11th Nation-wide Pension Adalat and 55th Pre-Retirement Counselling (PRC) Workshop organized by the Department of Pension and Pensioners Welfare in New Delhi tomorrow. The Ministry said that PRC Workshops are being conducted throughout the country, as part of Good Governance. The workshops aim to facilitate officials who are about to retire, in the superannuation process. In the workshop, the retiring employees will be provided with relevant information related to the retirement benefits and pension sanction process.

Our correspondent reports that the 11th Pension Adalat will focus on the resolution of long outstanding Super Seniors Pension Cases. The Pension Adalat would be attended by 22 Ministries and Departments including several union ministries.

**<><>RAHISUDDIEN/1727**

**SANJIO:: MEENU EP-I 27.08.2024**

**WB-STUDENTS RALLY**

The Bharatiya Janata Party (BJP) has declared a 12-hour bandh in West Bengal tomorrow from six in the morning to protest police action on participants marching to the state secretariat today. Sukanta Majumdar, President of Bengal BJP, made the announcement urging residents to participate in the general strike. Violence, in Kolkata, has been reported today during a student march 'Nabanna abhiyan' called by the 'Chatra Samaj' due to frequent clashes between the protesters and the police. The protesters were demanding the resignation of Chief Minister Mamata Banerjee and arrest of those involved in the rape and murder of a doctor at RG Kar Medical College and Hospital. The state government has said that it will not support the BJP called bandh. Alapan Banerjee, chief advisor to the chief minister, clarified the government's position in front of the media. He said, the state government has decided that public life in the state will be kept normal tomorrow. Everything will be on. Government employees have been asked to come to office on time. Shops will remain open. Public vehicles will ply. The government will make all arrangements for maintaining normalcy. Even if there is any loss, the government will see to it. **<><>S.Mandal/KOLKATA/MAIL/1741 HRS.**